వైఎస్‌ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 20 ఏప్రిల్ 2025


## గోశాల అభివృద్ధికి సహకరిస్తాం

దువ్వూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



మండల పరిధిలోని చల్లబసాయి పల్లె గ్రామ సమీపంలో తెలుగు గంగ రిజర్వాయర్ వద్ద ఉన్న గోశాలను అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిలు సహకరిస్తామని తెలిపారు. శనివారం వారు గోశాలను సందర్శించి అక్కడ ఉన్న గోవులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సంధర్భంగా గోశాల కమిటి సభ్యులు గోశాల అభివృద్ధికి 25ఎకరాల భూమి కేటాయించాలని, 2 బోర్లు ఏర్పాటుచేయాలని కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. వీటిని పరిశీలించి సాధ్యమైనంత వరకు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సాయి శ్రీ, మండల అధికారులు, కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతలకు అండగా కూటమి ప్రభుత్వం

### పంట నష్టపోయిన రైతులందరికి పరిహారం

### టిడిపి జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు



అరటి తోటలు పరిశీలిస్తున్న జగన్‌మోహన్‌రాజు, తాసిల్దార్ పీర్ మున్నీ

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

అకాల వర్షం ఈదురుగాలతో పంట నష్టపోయిన రైతులకు అందరికీ కుటుంబం అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు .పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. శనివారం అకాల వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను,అరటి తోటలు అయినా అధికారులతో కలిసి పరిశీలించారు. కొల్లావారిపల్లె, మిట్టమీద పల్లి, శవనవారి పల్లెలో దెబ్బతిన్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిదని, రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని అన్నారు. అలాగే ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని, కూటమి ప్రభుత్వంలో ప్రతి రైతు తల ఎత్తుకునేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లి దండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని పేర్కొన్నారు. అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉందన్నారు. నష్టపోయిన ప్రతి రైతు వెంటనే కోలుకునేలా ప్రభుత్వం నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో రాజంపేట తాహసిల్దార్ పీర్ మున్ని , ఆర్ ఐ శేషం రాజు,అగ్రికల్చర్ అధికారి ,హెచ్ ఓ, గ్రామ సచివాలయ అధికారులు, రైతులు,టీడీపి నేతలు గన్నె సుబ్బనరసయ్యానాయుడు, సురేంద్ర నాయుడు, కొండా శ్రీనివాసులు ,మంద శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయోమయంలో...

- జమ్మలమడుగు పట్టణంలో వైఎస్ఆర్‌సీపీకి రెండు కార్యాలయాలు
- ఒకటి మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిది.. మరొకటి ఎమ్మెల్సీ పీఆర్‌ది
- గత కొద్ది రోజులుగా రెండు కార్యాలయాల్లో నేతల హడావిడి
- ఎవరి వెంట నడవాలో తెలియక సంశయంలో పడ్డ కార్యకర్తలు



జమ్మలమడుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

జమ్మలమడుగు నియోజకవర్గంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. గత కొద్ది రోజులుగా పార్టీకి జమ్మలమడుగు పట్టణంలో రెండు రాజకీయ కేంద్రాలు నడుస్తుండడంతో ఎవరి కార్యాలయం వద్దకు వెళ్లాలో తెలియక అభిమానులు సంశయ పడుతున్నారు. ఓ వైపు మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, మరో వైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి వేర్వేరుగా కార్యాలయాలు నడుపుతుండడంతో జమ్మలమడుగులో రాజకీయం మరింత రంజుగా మారింది.

### సాక్షాత్తు పార్టీ అధ్యక్షుడే పంచాయతీ చేసినా..

తెదేపాలో ఉన్న రామసుబ్బారెడ్డి నాలుగేళ్ల క్రితం వైసీపీ కండువా కప్పుకున్నాడు. ఆయన 2021 నుంచి 2024 వరకు పార్టీకి పని చేసినా జగన్‌రెడ్డి మాత్రం చివరకు సుధీర్‌రెడ్డికే ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడు. అయితే జగన్ వ్యతిరేక గాలిలో సుధీర్‌రెడ్డి ఓటమి పాలు చెందిన విషయం అందరికీ తెలిసిందే. ఓటమి చవి చూడగానే సుధీర్‌రెడ్డి జమ్మలమడుగు నియోజకవర్గ కార్యకర్తలకు అందుబాటులో లేకుండా హైదరాబాదుకు మకాం మార్చాడు. దీంతో కార్యకర్తలు, గ్రామ, మండల స్థాయి నాయకులు ఈ విషయాన్ని జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటికే రామ సుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటుండడంతో జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం మండలాల్లో రామసుబ్బారెడ్డి ఇన్‌ఛార్జిగా, ఎర్రగుంట్ల, కొండాపురం, ముద్దనూరు మండలాల్లో సుధీర్‌రెడ్డిని ఇన్‌ఛార్జిగా ఉండాలని సాక్షాత్తు పార్టీ అధినేత జగన్ ఆదేశించి నియమించారు. ఈ వ్యవహారం కొద్ది రోజులు బాగానే నడిచినప్పటికీ ఇటీవల కాలంలో రామసుబ్బారెడ్డికి సంబంధం లేకుండా జమ్మలమడుగు, పెద్దముడియం, మైలవరం మండలాలకు తరచూ సుధీర్‌రెడ్డి వచ్చి వెళ్తున్నాడు. ఇదిలా ఉండగా 2వ పేజీలో



## ఉప్పుబానలకు తగ్గిన ఆదరణ..!

- 50 శాతం పైగా పడిపోయిన అమ్మకాలు.. - తయారీదారుల్లో ఆందోళన

(అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త)



గతంలో గ్రామీణ ప్రాంత వాసులు వేసవికాలం వస్తుందంటే నీటిని చల్లగా తాగేందుకు ముందుగానే ఉప్పుబానలు కొనుగోలు చేసేవారు. దీంతో వాటి తయారీదారులకు చేతి నిండా పని ఉండేది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో వీటిని తయారు చేసి విక్రయానికి సిద్ధం చేస్తారు. రానురాను ప్రజల జీవనం విధానంలో మార్పులు సంభవించడంతో వీటి వాడకం తగ్గిపోతుంది. ఈ ఏడాది మరీ దారుణంగా వీటి కొనుగోళ్ళు పడిపోయి తయారీదార్లు లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం పల్లెల్లో కూడా విలాస వస్తువైన ఫ్రిజ్‌లు దర్శనమిస్తున్నాయి. కొనుగోలు చేసేవారు లేక వీటికి ఆదరణ తగ్గుతుంది. చాలామందికి ఫ్రిజ్ నీరు పట్టదు కనుక కనీసం ఇలాంటివారైనా కుండలు కొంటున్నారు. లేకుంటే కుండల అమ్మకాలు పూర్తిగా పడిపోయి ఉండేవంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికే కుండల అమ్మకాలు తగ్గిపోవడం వల్ల తయారీదారులు కూడా కుండల తయారీపై పెద్దగా ఆసక్తిని కనబరచకుండా ఉన్న కుండలన్నీ అమ్ముడుపోయిన తరువాత కొత్త కుండల తయారీ విషయం ఆలోచించుకోవచ్చులే అని మిన్నకుండిపోతున్నారు. ఒకరు, ఇద్దరున్నవారు ఎక్కువగా కూజాలు కొనుగోలు చేస్తున్నారు. రూముల్లో ఉన్న విద్యార్థులు, వలస కూలీలు, ఆర్థికంగా వెనుకబడిఉన్నవారు మాత్రమే ఎక్కువగా ఈ కుండలను కొనుగోలు చేస్తున్నారు. గతంలో ఉన్న డిమాండ్ ఇప్పుడు ఉప్పుబానలకు కనిపించడం లేదు. గతంలో ఉప్పుబానలు వేసవిలో జరిగే విక్రయాలతో పోలిస్తే ఈ ఏడాది 50శాతం పడిపోయిందంటున్నారు. మట్టి కుండలు తయారుచేసే స్థానికులు కూడా వేసవిలో తమకు అమ్మకాల శాతం అధికంగా ఉంటుండడంతో వీటిని తయారుచేసేందుకే సమయం సరిపోయేది కాదని, ప్రస్తుతం విక్రయాలు బాగా పడిపోయాయని వాపోతున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా స్థానికంగా వచ్చి ప్రతి ఏడు ఉప్పుబానల వ్యాపారం చేసేవారున్నారు. మరికొందరు వేసవిలో ఉప్పుబానలు తీసుకొచ్చి ఫిబ్రవరి నుండి జూన్ వరకు ఉప్పుబానలు, మట్టికుండలు వ్యాపారం సాగిస్తుంటారు. అయితే అప్పుడప్పుడు అనుకోని సంఘటనల కారణంగా కుండలు పగిలిపోతుండడం జరిగినప్పుడు వీటి విక్రయదార్లు భారీగా నష్టాలను ఎదుర్కొనాల్సిన దుస్థితి తప్పడం లేదు. నష్టాలు జరిగినప్పుడు ఈ నష్టాలను పూడ్చుకోవడం ఏలాగో పేద కుటుంబాలకు చెందిన కుండల విక్రయదార్లకు అర్థం వాని పరిస్థితి. ప్రభుత్వం వీరి నష్టాల గురించి అసలు పట్టించుకోదు. నష్టాలు జరిగినప్పుడు కుండల విక్రయదార్లకు, కుండల తయారీదార్లకు అధికారులు దయచూపి ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ పథకాలను అందజేసి ఆదుకోవాలని కోరుతున్నారు. కుండలు అమ్ముడుపోతేగాని ఐదువేళ్ళు నోటికాడికి రాని కుటుంబాలు ఏన్నో ఉన్నాయి. ఇంటిల్లిపాది కష్టపడి కుండల తయారీతో పాటు అమ్మకాలు చేస్తున్న కుటుంబాలు అనేకం ఉన్నాయి. గతంలో వీటిని కొనేవాళ్ళు చాలా మంది ఉండేవారని ప్రస్తుతం అందరూ ఫ్రిజ్‌లను కొంటున్నారని ,వేసవిలో కాస్తో కూస్తో వ్యాపారం సాగుతుందని, మామూలు రోజుల్లో వీటి ముఖం చూసేవారే ఉండరని, ఈ కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి.

### అగ్ని ప్రమాదాల పట్ల

## ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలి

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



పట్టణంలోని పద్మావతి హాస్పిటల్‌లో అగ్నిమాపక వారోత్స వాలలో భాగంగా శనివారం అగ్నిమాపక ఇన్‌చార్జి ఆఫీసర్ చంద్రుడు ఆధ్వర్యంలో అక్కడి వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఫైర్‌ను అడ్డుకునే యంత్రాలతో పాటు అగ్నిప్రమాదం సంభవిస్తే తప్పించుకునే విధానం కూడా తెలుసుకోవాలన్నారు. అంతేకాకుండా అకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా అగ్ని ప్రమాదాలను ఎలా నివారించుకోవాలనే అంశంపై అగ్నిమాపక సిబ్బంది వివిధ విన్యాసాల ద్వారా చూపించారు. ప్రజలందరు కూడా ఏవైనా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు వెంటనే 101 టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని, వెంటనే ప్రమాదాలను అరికట్టే విధంగా అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. అగ్ని ప్రమాదాలను అరికట్టేందుకు అగ్నిమాపక సిబ్బంది ఎంతగానో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ అనుకోకుండా ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అగ్నిమాపక సిబ్బంది తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రమాదాలు అరికట్టడంలో వారి సేవలు మరువలేనివన్నారు. అనంతరం మాజీ డ్రగ్గిస్ట్ అండ్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు వేలూరు మురళిధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అగ్నిమాపక వారోత్సవాలు ఏర్పాటు చేసి అగ్నిప్రమాదాలపై ప్రజలను చైతన్య పరిచి చిన్న చిన్న అగ్ని ప్రమాదాలు జరిగినపుడు వాటిని అరికట్టడంలో ప్రజలు ఎంతగానో అవగాహన కలిగిఉన్నారన్నారు. అగ్నిమాపక సిబ్బంది సేవలు మరువలేనివని పలువురు అగ్నిమాపక సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్‌మెన్‌లు సుధాకర్,హరిక్రిష్ణ, డ్రైవర్ ఆపరేటర్ చెన్నయ్య ప్రభాకర్‌రావు, ఫైర్‌మెన్ కృష్ణానాయక్, శ్రీనివాసుల రెడ్డి, సిద్దేశ్వర , పుల్లయ్య, హోంగార్డులు,బాలయ్య, ఆసీం, రాజు, రాజశేఖర్, పాటు పలువురు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల్లో అవగాహన

మైదుకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మైదుకూరు ఇంచార్జ్ ఫైర్ ఆఫీసర్ బి.సత్యరాజు, ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది కేంద్రం నుండి బయలుదేరి నంద్యాల రోడ్డులో గల సామాజిక ఆరోగ్య కేంద్రం (గవర్నమెంట్ హాస్పిటల్) నందు చేరుకొని కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు ఏ విధంగా సురక్షితంగా బయటకు రావలెను అగ్నిమాపక పరికరాలు ఎలా వాడాలి మరియు రెస్క్యూ మెథడ్స్, అత్యవసర సమయంలో ఊపిరి సరిగ్గా లేనప్పుడు గుండె ఆగినప్పుడు సి.పి.ఆర్ ప్రయోగపూర్వకంగా చేసి సిబ్బందికి అక్కడ ఉన్న ప్రజలకు ఉపయోగపడేలా చూపించడమైనది ఈ కార్యక్రమం నందు శివ కృష్ణ,మెడికల్ సూపర్డెంట్ మరియు డాక్టర్లు, నర్సులు కాంపౌండర్లు, ప్రజలు మరియు అగ్నిమాపక సిబ్బంది హాజరు కావడం జరిగింది. అనంతరం పోరుమామిళ్ల రోడ్ లోని హెచ్ సి సి హాస్పిటల్‌కు వెళ్ళి అక్కడ కూడా కరపత్రములు పంచి అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు బహుళ గదుల నుండి పేషెంట్లను ఏ విధముగా తీసుకొని రావాలి అని ప్రయోగాత్మకంగా చూపించడమైనది ఈ కార్యక్రమం నందు డాక్టర్.భూమి రెడ్డి చంద్రశేఖర్, కాంపౌండర్స్, నర్స్ లు, ప్రజలు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.


















## ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్,



చాపాడు. ఏప్రిల్ 19. ప్రభాతవార్త..

పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో గ్రామపంచాయతీలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా శనివారం మండల వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించారు. అల్లాడుపల్లె గ్రామం యందు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు స్థానిక టిడిపి నాయకుడు పెరుగు వీరనారాయణయాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలలో ఈ వేస్ట్ సేకరణ, బహిరంగ ప్రదేశాలలో ఈ వేస్ట్ వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలకు అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ సుబ్బరామాంజనమ్మ, స్థానిక నాయకులు సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## డీసీసీ జిల్లా జెనరల్ సెక్రటరీగా అచ్చుతరాజు

కడప ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా యర్రగుడి అచ్యుతరాజుకు నియామక పత్రం అందజేసిన కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి. అనంతరం అచ్యుతరాజు మాట్లాడుతూ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ బలోపేతములో భాగంగా ఆంధ్రప్రదేశ్ పిసిసి చీఫ్ షర్మిల రెడ్డి నాకు ఈ పదవి కేటాయించడం జరిగింది అని. గతంలో బద్వేల్ టౌన్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులుగా 8 సంవత్సరాలు పనిచేయడం జరిగింది అని నేను కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నావంతు కృషి నేను చేస్తాను అని. నాకు ఈ పదవి రావడానికి ప్రధాన కారణం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు విజయ జ్యోతి, మాజీ రాజ్యసభ సభ్యులు, ప్రస్తుత ఏపీ మీడియా చైర్మెన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

## స్వచ్ఛంద స్వర్ణాంధ్ర



బద్వేలు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

స్వచ్ఛంద స్వర్ణాంధ్ర భాగంలో తోట్టిగారి పల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తోటిగారిపల్ల వనంపుల సచివాలయం పరిధిలోని అయ్యవారిపల్లె నందు స్వచ్యాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం మరియు వ్యాధి నిరోధక టీకాల పర్యవేక్షణ మరియు ఎన్సీడీసీడీ సర్వే భాగంలో డాక్టర్ జై వినయ్ కుమార్ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెంగయ్య పర్యవేక్షించి వీ చెకింగ్ ఎలక్ట్రికల్ వస్తువులైనటువంటి ఏ విధంగా డిస్పోర్ట్ చేయాల్సింది నష్టాలను గురించి ప్రజలకు అవగాహన కల్పించి ర్యాలీలు ప్రతిజ్ఞ చేయిడమైనది అదేవిధంగా టీకాలు కార్యక్రమంలో భాగంగా వ్యాధి నిరోధ టీకాలు సరైన సమయంలో సరైన టీకాలు వేస్తున్నారా లేదా అనేది పర్యవేక్షించి వ్యాధి నిరోధక టీకాలు యొక్క ప్రాముఖ్యతను గురించి లబ్దిదారులకు వివరించడమైనది అదేవిధంగా గ్రామం నందు జరుగు సంక్రమణ ఆ సంక్రమణ వ్యాధుల యొక్క సర్వేను గురించి పర్యవేక్షించి వైద్య సిబ్బందికి తగిన సలహాలు సూచనలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమంలో డాక్టర్ జె.వినయ్ కుమార్ హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య ఏఎన్ఎమ్స్ సిహెచ్ఓ ఆశా కార్యకర్తలు సచివాలయం సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది.

## మారెమ్మ తల్లికి రుద్రాభిషేకం..

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

కడప నగరంలో 49వ డివిజన్ అలంఖాన్ పల్లెలో కొలువుదీరిన శ్రీ మారెమ్మ దేవత ఆలయ 21 వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఈనెల 19, 20 తేదీలలో (శని, ఆదివారం) జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా శనివారం ఉదయం శ్రీ మారెమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి గణపతి పూజ, పుణ్యాహవాచనం, మూలవిరాట్ అమ్మవారికి ఘనంగా రుద్రాభిషేక కార్యక్రమం, పంచామృత అభిషేకం, పంచసూక్త పారాయణం, అష్టోత్తర శతనామావళి, మహా నైవేద్యం వంటి కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు ఆర్.జయరామరెడ్డి సారథ్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పలువురు గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేడు గ్రామంలో జాతర మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరగనుంది. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి నిండుకుండ బోనాలు, మొక్కుబడులు చెల్లించనున్నారు. అనంతరం బసవరాజులచే బండు లాగుడు పోటీలు జరగనున్నాయి.

## స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



కడప ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

కడప వికాస్ పాఠశాలలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం జరుపుకున్న వికాస్ విద్యార్థులుకడప కడప నగరంలో ఉన్నటువంటి వికాస్ పాఠశాలలో పిల్లలకు అవగాహన కల్పించేలా పాఠశాల ఎలక్ట్రానిక్ వ్యర్థాలను అదుపులో ఉంచడం వాటిని శాస్త్రీయంగా పారవేయడం అనే అంశంపై స్వచ్ఛత కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల కరెస్పాండెంట్ వికాస్ హరికృష్ణ పాల్గొన్నారు.. హరికృష్ణ మాట్లాడుతూ మా పాఠశాల గదులు ఆవరణ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం, మొక్కల పెంపకం, పెరుగుతున్న ఈ వ్యర్థాలు ఆరోగ్యం మరియు పర్యావరణం దాని ప్రభావం పై విస్తృత అవగాహన కల్పించారు . బ్యాటరీలు బల్బులు మరియు విలువైన లోహాలను ఎలక్ట్రానిక్ వంటి వ్యర్థాలను తప్పుగా పారవేయడం వల్ల కలిగే ప్రమాదకరమైన ప్రమాదాలను నివారించాలని సందేశాన్ని అందించారు. అందరూ స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞను తీసుకున్నారు.

## భారత్ స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులకు దుస్తులు పంపిణీ.

చిట్వేలి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:

భారత్ స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థులు ఎంతో నిబద్ధతతో, క్రమశిక్షణతో సేవాభావాన్ని అలవరుచుకోవాలని చిట్వేలి పి.ఎం.శ్రీ. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం ఎ.బి.ఎన్.ప్రసాద్ తెలిపారు. శనివారం పాఠశాలలోని స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేశారు. పాఠశాలకు మంజూరైన పి.ఎం.శ్రీ నిధుల ద్వారా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

## 21 నుంచి వైభవంగా కార్యసిద్ధి వినాయక స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు





బద్వేలు అర్బన్ ,ఏప్రిల్ 19 , ప్రభాతవార్త :

పట్టణంలోని మైదుకూరు రోడ్డులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణలో శ్రీశ్రీశ్రీ కార్యసిద్ది వినాయక స్వామి విగ్రహ ప్రతిష్టతో పాటు శిఖర కలశ ప్రతిష్ట మరియు కుంభాబిషేక మహోత్సవ కార్యక్రమాలు ఈ నెల 21వ తేది నుంచి 23వ తేది వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ, గౌరవ అధ్యక్షులు పీవీఎన్.ప్రసాద్, రాచపూడి సాయిక్రిష్ణ, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, ట్రెజరర్ఐ. చంద్రశేఖర్, జాయింట్ సెక్రటరీ సగళాసురేష్‌బాబుతోపాటు పలువురు కమిటి సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి షాపింగ్ వద్ద పలువురు కమిటి సభ్యులు, దాతల సహకారంతో అత్యంత వైభవంగా శ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుందని కావున పట్టణ ప్రజలందరూ విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. అలాగే మంగళవారం ప్రాత:కాల పూజ, జప పారాయణం, అవాహిత దేవతా హోమములు, గణపతి, రుద్ర స్వాకారా, ఆదిత్యాది నవగ్రహ హోమాలు, మూలమంత్ర హోమాలతో పాటుపాటు సాయంత్రం 5 గంటల నుంచి 9 గంటల వరకు మహా ప్రసన్నము, క్షీరాభిషేకము, ధాన్యాది వాసము, శయ్యాది వాసము, పుష్పాది వాసము, హోమములు దితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అంతేగాక 23వ తేది బుదవారం ప్రాత: కాలపూజ, దీక్షా హోమము, ప్రతిష్టా హోమము, శాంతి పౌష్టిక హోమము, మూలమంత్ర హోమము, బలిదానము, పూర్ణాహుతి, కుంభాభిషేకం, సర్వదర్శనము, మహదాశీర్వచనము తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నటుల తెలిపారు. ఆలయ నిర్మాణమునకు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విగ్రహప్రతిష్ట మహోత్సవానికి టీడీపీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధ,అధనపు సమన్వయకర్త విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి,మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది పీవీఎన్.ప్రసాద్, టీడీపీ జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ కనమర్లపూటి ప్రసాద్,ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ సాయిక్రిష్ణ, వైవీయూ పాలకమండలి సభ్యులు కొండపల్లి సుబ్బారావు, కౌన్సిలర్ చెవుల వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి. సుబ్బారావు,సెక్రటరీ నాగరాజుతోపాటు పలువురు కమిటి సభ్యులు ఆహ్వాన పత్రికను అందించారు.

## ప్రాంతీయ వైద్యశాలలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర

జమ్మలమడుగు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



జమ్మలమడుగు ప్రాంతీయ వైద్యశాలలో శనివారం స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం శనివారం జరిగింది. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛ దివస్ ఈ చెక్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ వేస్ట్‌కు సంబంధించిన వస్తువులను సేకరించి కియోస్క్/కలెక్షన్ డ్రమ్ బాక్స్‌లను ఏర్పాటు చేసి నిల్వ ఉంచారు. ఆసుపత్రి సిబ్బంది ఈ వేస్ట్ వల్ల ఆరోగ్యం మరియు పర్యావరణానికి కలిగే దుష్ప్రభావాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆసుపత్రి సిబ్బంది అందరూ మెడికల్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈ వేస్ట్ గురించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నర్సింగ్ స్టాఫ్, పారా మెడికల్ స్టాఫ్, శానిటేషన్ సిబ్బంది, పబ్లిక్ రెప్రజెంటేటీవ్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం.

చిట్వేలి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:



స్వచ్ఛతను సాధించే దిశగా ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాన్ని చిట్వేలి గ్రామంలో శనివారం ఉదయం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎలక్ట్రానిక్ వ్యర్థ పదార్థాలపై పై ర్యాలీ నిర్వహించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీ నిర్మాణం గావించుటకు ప్రతీ దుకాణం నందు యజమానులకు అవగాహన కల్పించి, సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ గ్రామ ఉపసర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి,ఎల్వీ మోహన్ రెడ్డి, ఎంపీడీవో మోహన్,ఉపాధి హామీ ఏ పీ ఓ నాగరాజు, పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గిరిధర్, వెలుగు మరియు పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

ముద్దనూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

మండలంలోని శెట్టి వారి పల్లి గ్రామంలో రైతు సేవ కేంద్రం సిబ్బంది మట్టి నమూనాలు సేకరించే విధానాన్ని ఏడీఏ వెంకటసుబ్బయ్య మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి శనివారం నాడు పరిశీలించారు. రైతులు తమ పొలాల్లో భూ సార పరీక్షలు తప్పకుండా చేయించుకొని తమ పొలాల్లో పోషకాల పరిమాణం,ఉదజని సూచిక,లవణ సాంద్రత,సేంద్రియ కార్బనం మొదలగు పోషకాలు ఎంత పరిమాణం లో ఉన్నాయి అనే విషయాన్ని తెలుసుకోవచ్చును అన్నారు. పోషకాల పరిమాణం ను బట్టి సాగు చేసే పంటలకు కావలసిన మేరకే ఎరువులను వాడుకున్నట్లయితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించవచ్చుఅని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్ర సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యం కావాలి

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 19 ప్రభాతవార్త



స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంఈఓ చక్రె నాయక్ ఎంపీడీవో ఉషారాణి పిలుపునిచ్చారు. శనివారం లక్కిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ కార్యాల యాలను మూడు రోడ్ల వరకు ర్యాలీ మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి నెలా 3వ శనివారం కచ్చితంగా ఈ కార్యక్రమం జరగాలన్నారు. మండలంలోని అన్ని గ్రామ సచివాలయాలలో పరిశుభ్రతలో అగ్రగామిగా నిలపాలన్నారు. ఇంటింటా నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి వెలుగు ఏపిఎం నిరంజన్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్ రెడ్డి, డాక్టర్ సిఫి నాయక్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

ముద్దనూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిగా ఉంచి ఎప్పటికప్పుడు పర్యవేస్తూ ఉండాలని జమ్మలమడుగు డిఎస్పి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం నాడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించి పలు రకాల రికార్డులను పరిశీలించి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని సిఐ దస్తగిరికి సూచించారు. అనంతరం మండలంలోని దొంగతనాలు, మట్కా జూదం వంటి అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా ఏర్పరిచి ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఎర్రగుంట్ల సీఐ నరేష్ బాబు, స్థానిక సీఐకి వివరించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ కు వచ్చు బాధితుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మైనుద్దీన్ పాల్గొన్నారు.



## ముందస్తు జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి మరియు ఫుల్ అడిషనల్ ఛార్జ్ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబా ఫకృద్దీన్ కడప న్యాయ సేవా సదన్‌లో ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో ముందస్తు జాతీయ లోక్ అదాలత్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 10వ తేదీ జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు రాజీ అయ్యేలా కృషి చేయాలన్నారు. పోలీసు స్టేషన్ల వారీగా కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు మనోజ్ రామ్నాథ్ హెగ్డే, కడప అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ప్రకాష్‌బాబు, కడప సబ్ డివిజనల్ పోలీసు అధికారి వెంకటేశ్వర్లు, మైదుకూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి రాజేంద్రప్రసాద్, సీఐ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో ఫైర్ సేఫ్టీపై అవగాహన

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 19 ప్రభాతవార్త



ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి రామయ్య పేర్కొన్నారు శనివారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రి నందు హాస్పిటల్స్ సూపర్డెంట్ నిలోఫర్ బేగంతో కలిసి సిబ్బందికి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రి లో ఫైర్ జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ చేసి చూపించారు.పెద్దపెద్ద పరిశ్రమంలోనే ఇలాంటి సంఘటన జరుగుతాయని ఇలాంటి సంఘటన జరగకుండా ముందుగానే జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించార కార్యక్రమంలో డాక్టర్లు ధరణి కుమార్, జీవన్ కుమార్, మ హేష్, భరత్, నిసార్ అహమ్మద్, రెడ్డి కీర్తి, సులోచన, రెడ్డి కృష్ణ, ప్రసాద్, దీపికా అగ్నిమాపక సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణానికి హానికరం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :



ఈ వేస్ట్ ను ఎక్కడ పడితే అక్కడ పారవటం పర్యావరణానికి హానికరమని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. శనివారం స్థానిక టిబి రోడ్ లోని అన్న క్యాంటీన్ వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు, వ్యాపారులు ఇళ్ళలో గాని, షాపులలో గాని ఎక్కడైనా ఈవేస్ట్ (పాడైపోయిన మరియు వాడకుండ పక్కన వేసినటువంటి అన్ని ఎలక్ట్రానిక్ వస్తువులు) ఉన్నట్లు అయితే వాటిని ఇంటి వద్ద కాని, కార్యాలయాలలో కాని, షాపులలో కాని వేరు చేసి ఉంచితే పురపాలక సేకరణ సిబ్బంది వచ్చి సేకరిస్తారని వివరించారు. టిబి రోడ్డు అన్న కాంటీన్ దగ్గర, శివాలయం ఎదురుగా మరియు గాంధీ పార్క్ దగ్గర ఇవేస్ట్ ని తీసుకోవడానికి కియాస్క్ (ఇవేస్ట్ డబ్బులు) ఏర్పాటు చేశామని, ఏర్పాటు చేసిన కియోస్క్ లో వేసి సహకరించి పర్యావరణాన్ని కాపాడటంలో సహకారం అందించాలని సూచించారు.

## అంకాలమ్మ తల్లి ప్రత్యేక పూజలు



మైదుకూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

వనిపెంట రోడ్డులో ఉన్న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైదుకూరు గ్రామ పెద్దలు మరియు ప్రజల ఆధ్వర్యంలో 19425 శనివారం అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ పునరుద్ధరణ దాత కీర్తిశేషులు కసెట్టి నరసింహులు, కీర్తిశేషులు కసెట్టి పార్వతి కుమారుడు కసెట్టి కిరణ్ కుమార్, కోడలు కసెట్టి వీణా వాణి, వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.అనంతరం రాత్రి ఆర్కెస్ట్రా, నిర్వహించారు. 20425 ఆదివారం బోనాలు, సుడిబండి ఉత్సవము,21425 సోమవారం వృషభరాజ్యములచే రాష్ట్రస్థాయి బండలాగు పోటీలు జరపాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో దాతలు కూడా సయా సహకారాలు అందించారని ఆలయ పెద్దలు తెలిపారు. మైదుకూరు పట్టణ ప్రజలు శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాల మహోత్సవం తిలకించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

## గ్రామస్థాయి నుండి బిజెపి బలోపేతానికి కృషి

కురబలకోట ఏప్రిల్ 19 ప్రభాతవార్త



గ్రామస్థాయి నుంచి బిజెపి బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల కృష్ణమూర్తి అన్నారు. శనివారం కురబలకోట మండలం అంగళ్ళ వద్ద ఉన్న తట్టివారి పల్లిలో మండల కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శేఖర్ రెడ్డి మండల సెక్రటరీలు కరుణాకర్ రెడ్డి ప్రసన్నకుమార్ వైస్ ప్రెసిడెంట్ రాజారెడ్డి లక్ష్మీదేవి స్వప్న రాష్ట్ర గో సంరక్షణ అధ్యక్షులు అష్ఫ్ వేణుగోపాల్ రెడ్డి నాగార్జున సుమంత్ సీనియర్ నాయకులు నాగరాజా బాలకృష్ణ , సుబ్బారెడ్డి మైనార్టీ నాయకులు మస్తాన్ పాల్గొన్నారు.

# అయోమయంలో...

సుదీర్‌రెడ్డి శుక్రవారం ఏకంగా జమ్మలమడుగు పట్టణంలోని తన కార్యాలయంలో కూర్చొని తన అనునాయులను కార్యాలయానికి పిలిపించుకున్నాడు. రామసుబ్బారెడ్డి ఆఫీసుతో పాటు సుధీర్ కార్యాలయం కూడా కళకళలాడుతుండడంతో ఒకే నియోజకవర్గంలో వైసీపీకి రెండు రాజకీయ కేంద్రాలు మంచిది కాదని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

### ఎమ్మెల్యే టికెట్ ఎవరికి వరిస్తుందో..?

2029లో జరగనున్న సాధారణ ఎన్నికల్లో వైసీపీ తరుపున జమ్మలమడుగు ఎమ్మెల్యే టికెట్ ఎవరికి వరిస్తుందోనన్న చర్చ జోరుగా నడుస్తోంది. ఒక వేళ ఈలోపు జమ్మలమడుగు నియోజకవర్గం రెండు అసెంబ్లీ సెగ్మెంట్లుగా విడిపోతే ఇరువరికి టికెట్ వస్తుందన్న ధీమా కార్యకర్తల్లో స్పష్టంగా కనిపిస్తోంది. కానీ ప్రస్తుత పరిణామాలను నిశితంగా పరిశీలిస్తే వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గ విభజన జరిగే పరిస్థితి కనుచూపుమేరలో కనిపించడం లేదు. దీంతో 2029 ఎన్నికల్లో ఆరు మండలాలతో కూడిన జమ్మలమడుగు నియోజకవర్గం నుంచి వైసీపీ తరుపున ఎవరు పోటీలో ఉంటారన్నది అందరికీ ఆసక్తిగా మారింది. వాస్తవానికి ఆ పార్టీ అధిష్టానం వీరిరువురికి చెరి మూడు మండలాలను అప్పగించి ఈ నాలుగేళ్ళ వీరి పని తీరును పరిశీలించి ఎవరికి టికెట్ ఇవ్వాలో 2029లో నిర్ణయించవచ్చని భావించింది. కానీ ప్రస్తుత పరిస్థితిని చూస్తే ఒకరి దాంట్లో మరొకరు జోక్యం చేసుకుంటూ కార్యకర్తలను అయోమయంలో పడేశారు. వాస్తవానికి ఆరు నెలల క్రితమే ఈ మూడు మండలాల్లోని సుధీర్‌రెడ్డి వర్గమంతా జగన్ ఆదేశాల ప్రకారం రామసుబ్బారెడ్డి చెంతకే చేరింది. దొడియం విష్ణువర్ధన్‌రెడ్డి, బడిగించల చంద్రమౌళి లాంటి అతి కొద్ది మంది నాయకులు తప్ప మిగిలిన వారంతా రామసుబ్బారెడ్డి చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఎవరైతే జగన్ అభిమానులుగా ఉంటూ రామసుబ్బారెడ్డికి దూరంగా ఉంటున్నారో వారితో సుధీర్‌రెడ్డి కాంటాక్ట్‌లో ఉంటున్నారని తెలుస్తోంది. ఇప్పుడు ఏకంగా సుదీర్‌రెడ్డి జమ్మలమడుగు పట్టణంలోని తన కార్యాలయానికి కూడా తరచూ వచ్చి వెళ్తుండడంతో సామాన్య కార్యకర్తలు ఎవరికి టికెట్ వస్తుందోనన్న మీమాంశలో సతమతమవుతున్నారు. అధిష్టానం జోక్యం చేసుకొని ఎవరో ఒకరిని వైసీపీ అభ్యర్థిగా ప్రకటిస్తే తప్ప కార్యకర్తల్లో ఈ అయోమయం తొలగదని పార్టీ శ్రేయోభిలాషులు కోరుతున్నారు.

## ఖాదర్ పల్లెలో పోలీసులు నాకాబందీ

చాపాడు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :

మండలంలోని ఖాదర్ పల్లెలో శనివారం పెద్ద ఎత్తున పోలీసులు నాకాబందీ నిర్వహించారు. మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్, ట్రైనీ డీఎస్పీ భవాని ల ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా ఖాదరపల్లెలో నాకాబందీ నిర్వహించామన్నారు. ఎక్కడ ఎలాంటి ఆయుధ పరికరాలు దొరక లేదన్నారు. ప్రజలు ఎలాంటి గొడవలు, కక్షలు లేకుండా ప్రశాంతంగా జీవించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ శివశంకర్, చాపాడు ఎస్ఐ చిన్న పెద్దయ్య, పోలీసులు పాల్గొన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటలు

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి కి నిప్పు తెచ్చిన పోలేరమ్మ గుడి వద్ద షాపింగ్ కాంప్లెక్స్ బహిరంగ వేలం పాటలను ఈనెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు నుండి ప్రారంభమవుతాయని ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ మరియు మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి తెలియజేశారు. జిల్లా దేవాదాయ శాఖ అధికారి సమక్షంలో భక్తుల మధ్య బహిరంగంగా వేలం పాటలు జరుగుతాయని తెలిపారు. 3 నెంబర్ రూమ్ దగ్గర నుండి 6 నెంబర్ రూమ్ వరకు అనగా 4 రూములు వేలంపాటలు ఉంటాయన్నారు.

## ఉచిత కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాత వార్త :



ఉచిత కుట్టు శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సూచించారు. శనివారం ఆయన ఆంధ్రప్రదేశ్ వెనుక బడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ వారి సహకారంతో స్థానిక ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు నందు మరియు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ఆవరణంలో గల స్త్రీ శక్తి భవన్ నందు ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉపాధికి మంచి అవకాశం అని ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్తియార్, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు పోసా వరలక్ష్మి, గాజుల శివ జ్యోతి, వంగనూరు మురళీధర్ రెడ్డి, కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్లు వద్ది బాలుడు, తలారి పుల్లయ్య, టీఎన్టీయుసి జిల్లా అధ్యక్షులు చింతకుంట కుతుబుద్దీన్, పోసా భాస్కర్, ప్రతాప పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ర్యాలీ

దువ్వూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



స్థానిక ఎంపీడీఓ కార్యాలయం నుండి మూడు రోడ్ల కూడలి వరకు శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ సంధర్భంగా ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వ్యర్థాలపై అవగాహణ కల్పించారు. ఎలక్ట్రానిక్ పరికరాలను ఎక్కడ పడితే అక్కడ వేయడంతో మానవ, జంతు జాతికి ఇబ్బందులు కలుగుతాయన్నారు. ఈ వ్యర్థాలను ఎలా వేయాలో అవగాహణ కల్పించారు. అలాగే పరిసరాలు పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త సేకరణ తదితర అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ హరికృష్ణ, సర్పంచ్ చంద్రరాయుడు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణంలోని నాలుగురోడ్ల సర్కిల్ సిద్దవటం రోడ్డులో లైఫ్‌స్టైల్ షాపు పక్క సందులో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందారు. విషయం తెలుసుకున్న అర్బన్ సీఐ రాజగోపాల్, ఎస్ఐ సత్యనారాయణ మృతుని ఫోటో అన్ని గ్రూపుల ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ, మృతుని కుటుంబ సభ్యుల ఆచూకీ తెలియరాలేదు. దీంతో శనివారం సీఐ రాజగోపాల్ విధి నిర్వహణలో భాగంగా మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డికి సమాచారం ఇవ్వడంతో మున్సిపల్ సిబ్బంది అనాథశవానికి అంత్యక్రియలు నిర్వహించారు.

## స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

బ్రహ్మంగారిమఠం ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):



మండలంలోని అన్ని పంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 3వ శనివారం నిర్వహిస్తున్నట్లు స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా ఈనెల 3వ శనివారం ఈ వేస్ట్ అనే థీమ్ తో స్వచ్ఛ దినోత్సవాన్ని నిర్వహించాలని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వీర నారాయణరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంగముని రెడ్డి మాట్లాడుతూ శనివారం జరగనున్న కార్యక్రమాల గురించి శుక్రవారం రోజున టామ్ టామ్ మరియు మైకు ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో మల్లికార్జున, విస్తరణ అధికారి పి ఆర్ డి సురేష్, జూనియర్ జూనియర్ అసిస్టెంటు సుజేంద్ర, జోగయ్య, పాలరామిరెడ్డి సన్నపురి శీను పాల్గొన్నారు. ఇందులో భాగంగా బ్రహ్మంగారిమఠం ఐదు రోడ్ల కూడలి సర్కిల్ నందు ఈ వేస్ట్ సేకరణ ఏర్పాటు చేయాలని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలుగు దేశం పార్టీ ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఆఫీస్ ఏపీఎం, కైపు భాస్కర్, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్ రావు, అంగన్వాడీ టీచర్లు, ఎం పి హెచ్ ఏ వీరజోష్న, విజయ లక్ష్మి, సరస్వతి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్య వైఖరే కారణం

మదనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవర్త



మదనపల్లి రూరల్ మండలం, పొన్నేటిపాలెం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉచ్చుకు తగులుకొని మృతి చెందిన చిరుత పులి విషయంలో ముమ్మాటికి ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యమే అని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రామదాస్ చౌదరి తెలిపారు. శనివారం చిరుత పులి మృతి విషయంలో ఎలాంటి సంబంధం లేని రైతులు అటవీ శాఖ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. రైతుల అరెస్టు విషయంలో రైతుల బంధువులు, గ్రామస్తులతో కలిసి ముందుగా ఫారెస్ట్ రేంజర్ ప్రసాద్ రావుతో చర్చించారు. చిరుత పులి చనిపోయింది రైతుల పొలాల్లో కాదని, అటవీ శాఖ పరిధిలో ఉన్న చెట్ల పొదల్లో ఉచ్చుకు ఇరుక్కొని మృతి చెందిందని ఎఫ్ఆర్ ఓ దృష్టికి రాందాస్ చౌదరి తీసుకువచ్చారు. ఉచ్చులో ఇరుక్కున్న చిరుత పులిని చూసి రైతులే దానిని కాపాడేందుకు ఉదయం 7:30 గంటలకు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారని ఫారెస్ట్ రేంజర్‌కు తెలియజేశారు. నిత్యం ఈ ప్రాంతంలో వన్యమృగాలు, అడవి పందులు సంచారం చేస్తుంటాయని తెలియజేశారు. అటవీ శాఖ అధికారులు ఉచ్చులో పడిన చిరుత పులిని కాపాడేలా అధునాతనమైన యంత్ర సామాగ్రితో మత్తు ఇంజక్షన్ ఇచ్చి ప్రాణాలు నిలబెట్టేవారని చర్చించారు. నిర్లక్ష్యమంతా అటవీ శాఖ అధికారులుదేనని, ఇందులో ఏ మాత్రం రైతులకు సంబంధం లేదని రాందాస్ చౌదరి సూచించారు. రైతులకు ఈ కేసుకు సంబంధించి న్యాయం చేయాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ను రైతుల కుటుంబీకులతో కలిసి ఈనెల 21న పవన్ కళ్యాణ్ ను కలుస్తున్నట్లు చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ఆరిఫ్ మృతి

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 19 ప్రభాత వార్త



మండలంలోని చింతకుంటపల్లికి చెందిన షేక్ ఆరిఫ్ మదనపల్లె, తిరుపతి రోడ్డు మార్గంలో చిన్న తిప్ప సముద్రం (సి.టి.ఎం) గ్రామ సమీపంలోని ఓమిని వ్యాన్లో చెట్టుకు ఢీకొని శనివారం ఆరిఫ్ 35 అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు బంధువుల వివరాలు మేరకు ఆరిఫ్ తన మిత్రుడు ముజాహిద్ మరియు బంధువులు కలసి పనిమీద మదనపల్లెకు బయలుదేరారని ముగించుకొని తిరిగి వస్తుండగా మదనపల్లితిరుపతి రోడ్డు మార్గం లోని చిన్న తిప్ప సముద్రం (సి . టి . ఎం ) గ్రామ సమీపంలోని ఎదురుగా వస్తున్న స్కూటర్ను తప్పించిపోయి వ్యాను చెట్టుకు ఢీకొని ఆరిఫ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు వ్యాన్లో ప్రయాణిస్తున్న తన మిత్రుడు ముజాహిద్ తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు గమనించి ఇద్దరినీ 108 ద్వారా మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆరిఫ్ మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారని బంధువులు తెలిపారు ముజాహిద్ పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు తరలించారాణి వారు తెలిపారు మృతుడు ఆరిఫ్ లక్కిరెడ్డిపల్లి మండలంలో చింతకుంట పల్లెకు ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. ఈయనకు భార్య నలుగురు పిల్లలు ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు గ్రామం అంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

## రేపు 6వ తరగతి ప్రవేశ పరీక్ష

లక్కిరెడ్డిపల్లి; ఏప్రిల్ 19 ప్రభాత వార్త

మండలంలోని ఏపీ మోడల్ స్కూల్లో 2025, 26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఆరో తరగతి ప్రవేశం కొరకు రేపు 21వ సోమవారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ రాజకుమార్ తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టికెట్లు పొంది పరీక్షకు హాజరు కావాలన్నారు. 9 గంటలకు ఏపీ మోడల్ స్కూల్ నందు హాజరు కావాలన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలు వలన గాలి నీరు నేల కలుషితం

సుండుపల్లి, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరి అయిన పద్ధతిలో రిసైక్లింగ్ చేయాలని లేకపోతే గాలి నీరు నేల కలుషితం అవుతాయని రాయవరం ప్రైమరీ ఆరోగ్య కేంద్రం నందు జరిగిన స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో డాక్టర్ రుబీనా తెలియచేశారు. ఈ కార్యక్రమంలో చెట్లు నాటడం జరిగినది. స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా ప్రజలకు అవగాహనా కల్పిస్తూ ఉపయోగించిన ఎలక్ట్రానిక్ వస్తువులు ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, టీవీ లు మ్యూజికల్ సిస్టమ్ , ట్యూబ్ లైట్ మొదలైన ఎలక్ట్రానిక్ వ్యర్థాలు సరియైన పద్ధతిలో విసర్జించక పోవడం వలన గాలి, నీరు,నేల కలిసితం అవుతాయని, నేల కలుసితం కావడం వలన సీసం పాదరసం, క్యాడ్మియ్య వంటి విషపూరితాలు తయారు అయి ఆరోగ్యం మీద ప్రభావితం చేస్తాయని. కావున వాడిన ఎలక్ట్రానిక్ ఎక్కడ దంటే అక్కడ పారావేయరాదని చెప్పారు. ఈ ప్రోగ్రాం నందు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్, సి.హెచ్.ఓస్, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

## గాయపడ్డ కార్మికుడికి ఆర్థిక సాయం

పీలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



ఆర్థిక సాయం అందిస్తున్న ఈఓ

విధి నిర్వహణలో గాయపడ్డ పారిశుధ్య కార్మికుడికి ఈఓ వై. గురు మోహన్ ఆర్థిక సాయం అందించారు. పీలేరు గ్రామ పంచాయతీలో సుమారు 20 ఏళ్లుగా పారిశుద్ధి కార్మికుడిగా పనిచేస్తూన్న లక్ష్మయ్య మురికి నీటి కాల్వ శుభ్రపరిచే క్రమంలో ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. సమాచారం తెలిసిన వెంటనే ఈఓ బాధితుడు ఇంటికి వెళ్లి రూ.5000లు తన సొంత నిధులను అందించి మానవతను చాటుకున్నారు. కార్మికుడి పరిస్థితిని అర్థం చేసుకొని ఇతోధిక సాయాన్ని అందించిన ఈఓకు గ్రామపంచాయతీ కార్మిక యూనియన్ నాయకులు, కార్మికులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు శానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్ యూనియన్ రాష్ట్రఅధ్యక్షులు ధనాసి వెంకట్రామయ్య, పీలేరు గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు బివి రమణ, ప్రధాన కార్యదర్శి ఓబులయ్య, ప్రతాపరెడ్డి, సుబ్రమణ్యం, కార్మికులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ కవచం లాంటిది

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :

వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన అనుకోని ప్రమాదాలు జరిగినపుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అర్బన్‌సీఐ రాజగోపాల్, ఎస్ఐ-2 జయరామిరెడ్డిలు అన్నారు. శనివారం పలువురు ద్విచక్ర వాహనదారులకు రోడ్డు ప్రమాదాలపై సీఐ రాజగోపాల్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా వాహనదారులు ప్రతి ఒక్కరూ అధికవేగాన్ని తగ్గించి వాహనాలు నెమ్మదిగా నడపాలని వాహనాలు తోలే ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనాలు తోలేటపుడు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. అలాగే మైనర్‌లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఆయా దుకాణాల వద్ద వాహనాలునిలపరాదని, వీరితోపాటు ఆటోలు, తోపుడుబండ్ల వారు ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారని కావున ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు వహించలన్నారు. పోలీసు చట్టాలను పాటించని వారిపై చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది నాగరాజ, రాజు, సుధాకర్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.



## భావితరాల ఆరోగ్యమే 'స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ దివస్'

గాలివీడు, ఏప్రిల్ 19(ప్రభాతవార్త):



భావితరాల ఆరోగ్యం కోసమే 'స్వచ్ఛ ఆంధ్రా- స్వచ్ఛ దివస్' కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఎంపీడీఓ జవహర్‌బాబు పేర్కొన్నారు. శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ఉపాధి, ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ, ఇరిగేషన్ సిబ్బంది, ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండు ఆవరణంలో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పారిశుధ్యాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు.

## పాలక మండలి పెట్టుకొని ధర్నా చేపట్టడం సిగ్గు చేటు

వేంపల్లె : ఏప్రిల్ 19 (ప్రభాత వార్త):



మేజర్ పంచాయతీలో పాలక మండలి అంతా వైసీపీ నేతలే ఉండి కూడ ధర్నా చేపట్టడం సిగ్గు చేటని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దొడ్డి దారిన వచ్చి మేజర్ పంచాయతీలో వైసీపీ నేతలు పాలక మండలి సభ్యులుగా ఉన్నారని చెప్పారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన డబ్బులు ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి పంచాయతీ అకౌంట్ లో ఉన్న డబ్బులను చెక్ రూపంలో ఇవ్వకుండా నగదు రూపంలో ఇవ్వడం వలన ఇటీవల సస్పెండ్‌కు గురికావడం జరిగిందని చెప్పారు. వైసీపీ నేతలు చేపట్టిన ధర్నా చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నట్లు ఉందన్నారు. వైసీపీ పాలనలోనే వేంపల్లెలో త్రాగునీటి సమస్య, పారిశుధ్య సమస్య తలెత్తిదని చెప్పారు. పంచాయతీలో అవినీతి చేసింది వైసీపీ నేతలే అన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నేతలు మహమ్మద్, వేమ కుమార్, దక్కా రమేష్, శివ ఎడాల జగదీష్ పాల్గొన్నారు.

## చెయ్యాలి చెల్లి పెల్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది ప్రధాన మంత్రి మోడీ వైఖరి

వేంపల్లి: ఏప్రిల్ 19 (ప్రభాతవార్త):



మే నెల2వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతికి శంఖు స్థాపన కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రావడం హర్షనీయమైనప్పటికీ చెయ్యాలి చెల్లి పెల్లి మళ్ళీ మళ్ళీ అన్నట్లుంది అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్. తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటికే 2015 అక్టోబర్22 న విజయదశమి నాడు అమరావతి ప్రాంతం లోని ఉద్దండ రాయునిపాలెం వద్ద ప్రజల సమక్షాన పార్లమెంటు మట్టి, యమునా నది నీటిని తెచ్చి నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి హోదాలో శంఖు స్థాపన చేశారు. మళ్ళీ మే 2 న అదే పనికి శంఖు స్థాపన చేయబోతున్నారు. శంకుస్థాపన చేసి 10 సంవత్సరాలు అయినా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా వుండిపోయాయి. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులు గ్రాంట్ రూపం లో కేంద్రం రాష్ట్రానికి ఇవ్వాలి అని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రతి లబ్ధిదారునికి రేషన్ అందివ్వాలి

వేంపల్లె: ఏప్రిల్ 19 (ప్రభాత వార్త):



ప్రతి లబ్దిదారునికి డీలర్లు రేషన్ అందివ్వాలని పులివెందుల ఆర్డీవో చిన్నయ్య పేర్కొన్నారు. శనివారం వేంపల్లెలోని చింతలమడుగుపల్లె, కాలేజీ రోడ్డులో ఉన్న రేషన్ షాపులను పులివెందుల ఆర్డీవో చిన్నయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే రేషన్‌కు సంబంధించిన రికార్డులను కూడ తనిఖీ చేసి స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆర్డీవో చిన్నయ్య మాట్లాడుతూ ప్రతి నెల కార్డుదారులకు రేషన్ అందలేదని పిర్యాదులు అందితే అలాంటి డీలర్లుపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రేషన్ బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు డీలర్ షిప్ లను రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. బియ్యం పంపిణీ చేసే సమయంలో కూడా కార్డుదారులకు సమాచారం కూడ ఇవ్వాలని సూచించారు. ఈయన వెంట ఆర్ఐ లోకేష్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తా

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీవాణి తెలిపారు. శనివారం ఆమె ఆసుపత్రిలో సూపరిండెండెంట్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రధానంగా గైనకాలజిస్ట్ సమస్య పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా ఇతర విభాగాలలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు. జిల్లా ఆసుపత్రి ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని, ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందిస్తామని వివరించారు. గైనకాలజీ సమస్య వుందని, కానీ బయటికి రెఫర్ చేయకుండా వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## అంకాలమ్మ విగ్రహ ప్రతిష్టా ఉత్సవాలు

ఖాజీపేట, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



ఖాజీపేట మండలం కె.అగ్రహారం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంకాలమ్మ గుడిలో విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు శుక్రవారం నాడు ప్రారంభమయ్యాయి. బ్రహ్మశ్రీ శివశంకర్ శర్మ బ్రహ్మత్వమున లోకేష్ శర్మ గారి ఆచార్యత్వమున జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ప్రాత: కాల పూజ, గణపతి పూజ, నవగ్రహ పూజ, చండీ హోమం, రుద్రాభిషేకం తదితర పూజలు జరిపి మధ్యాహ్నం గ్రామోత్సవం నిర్వహించారు. సాయంత్రం దీక్షా హోమము శాంతి పౌష్టిక హోమము, పుష్పాదివాసము, క్షీరాధివాసము, ధాన్యాతివాసము, సయ్యాదివాసము తదితర పూజలు నిర్వహించారు. అలాగే ఆదివారం యంత్ర ప్రతిష్ట, అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, శిఖర కలష ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, బలిహరణము తదితర కార్యక్రమాలు జరుగుతాయని కమిటి సభ్యులు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్టలో భాగంగా అగ్రహారం వైకాపా నాయకులు, ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్ ఆహ్వానం మేరకు శనివారం నాడు మాజీ ఏపీఐఏసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి మండల వైకాపా నాయకులు ఇరగం రెడ్డి నాగేశ్వర్ రెడ్డిలు ప్రతిష్ట ఉత్సవాలకు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి వేత పండితుల ఆశీర్వాదాన్ని పొందారు. ఉత్సవ వేడుకల్లో మాజీ ఆప్కో చైర్మెన్ గుజ్జల శ్రీను, ఖాజీపేట వైకాపా మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీమోహన్ రెడ్డి, కొత్తపేట ఎంపీటీసీలు చంద్ర శేఖర్ రెడ్డి, భూమాయపల్లి బాబు రెడ్డి, సర్పంచులు గోపిరెడ్డి పెద్దిరెడ్డి, కొత్తపేట గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలు జరిగిన మూడు రోజుల పాటు మైదుకూరు నియోజికవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుండ్లకుంట శ్రీరాములు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## ఎగ్జిబిషన్ టెండర్ల అవినీతిపై నిగ్గు తేల్చాలి..

బిజెపి జిల్లా అధ్యక్షులు జింగిటి వెంకటసుబ్బారెడ్డి

కడప కార్పొరేషన్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



ఎగ్జిబిషన్ టెండర్లలో అవినీతికి అవకాశం ఇస్తూ కేవలం రూ.30 లక్షకే కట్టబెట్టి కడప నగరపాలక సంస్థ ఆదాయానికి గండి కొట్టారని బిజెపి కడప జిల్లా అధ్యక్షుడు జంగిటి వెంకట సుబ్బారెడ్డి ఆరోపించారు. ఈ మేరకు శనివారం కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్ రెడ్డి ని కలిసి ఎగ్జిబిషన్ టెండర్లు జరిగిన అవినీతిపై నిగ్గు తేల్చాలని వినతిపత్రం ఇచ్చారు. అవినీతి పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బిజె వై ఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్తల పవన్, సాయి ప్రకాష్ కుమార్, సాయి ప్రవీణ్ కుమార్, చందు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణాంధ్ర లక్ష్యంగా ప్రతిజ్ఞ

పెద్దమండెం ఏప్రిల్ 19 ప్రభాతవర్త



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

మండలంలో ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర నిర్మాణమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని ఎంపీడీవో శ్రీధర్ అన్నారు. శనివారం మండలంలోని పంచాయతీలలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ్ ఆంధ్ర పనులను నిర్వహించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులు అధికారులు ఫ్లిప్ కార్డులో చేతపట్టి పురవీధుల గుండా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఏ వ్యాధులు రావని మురికి నీటిన బ్లీచింగ్‌తో శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అందుకు ప్రజాప్రతినిలో ప్రజలు సహకరించాలని కోరారు అలాగే ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని వ్యాపారస్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ పై మహిళలకు సూచనలు

పెద్దమండెం ఏప్రిల్ 19 ప్రభాతవర్త



పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా శనివారం మండలంలోని పాపేపల్లి పంచాయతీ గుడిసివారిపల్లె అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడపై అవగాహన సదస్సు ను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నౌజియా బేగం తెలిపారు గర్భవతులకు పిల్లలకు తల్లులకు వెయ్యి రోజుల సంరక్షణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు గర్భవతులు బాలింతలు రెండు సంవత్సరాల పిల్లలకు అందించవలసిన పౌష్టిక ఆహారం గురించి వివరించారు బాలింతలు గర్భవతులు డెలివరీ అయినప్పటి మూడు సంవత్సరాల పిల్లల ఎదుగుదల వరకు పోషకాహారం అందించాలని అన్నారు తక్కువ బరువు గల పిల్లలకు ఆరోగ్య పరీక్షలు ఆకలి పరీక్షలు నిర్వహించి ఎన్ ఆర్ సి గురించి అవగాహన కల్పించారు వారు తీసుకోవలసిన ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## పరిశుభ్రతలో అందరూ భాగస్వాములు కావాలి

పీలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :



ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

పీలేరు పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీలేరు ఎంపీడీవో శివశంకర్, గ్రామపంచాయతీ ఈవో వై గురు మోహన్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం "స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్" కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పట్టణంలోని పీలేరు పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సచివాలయంసిబ్బంది, అధికారులు, పంచాయతీ కార్మికులు, తో కలిసి పంచాయతీ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు, పీలేరు రైతు మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామ్మూర్తి, నౌలాక్, ఈ వోఆర్‌డి లతీఫ్ ఖాన్, సానిటరీ ఇన్స్పెక్టర్ నౌషాద్, జ్ఞాన శేఖర్, లతో కలిసి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు.

## ఆక్రమణలను మున్సిపల్ అధికారులు పట్టించుకోవాలి

మదనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాతవార్త.



పట్టణంలోని కోమటి వాని చెరువు బహుదానది, కురవంక చెరువుల ఆక్రమణలపై మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో 30 ఏళ్లుగా ఉన్న రూం కూలిపోవడంతో అందులోనే తిరిగి గోడను నిర్మించి రేకులు వేసుకుంటుండగా మున్సిపల్ సిబ్బంది అనుమతులు లేవన్న కారణంతో జెసిబితో నిర్మాణాలను తొలగించడం దుర్మార్గం అని అన్నారు. పట్టణంలో ప్రధాన మైన రహదారులను ఆక్రమించి భవణాలు నిర్మాణం చేశారు. వాటిపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదో పట్టణ ప్రజలకు సమాధానం చెప్పాలని తెలిపారు. సాంబశివ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే అధికారికంగా చేయాలి

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త:



శిలలపై శిల్పాలు చెక్కి.. అద్భుతమైన కట్టడాలుతో చెక్కుచెదరని దేవాలయాలను నిర్మించి సృష్టికి అందాలను శ్రీకృష్ణదేవ రాయల పరిపాలల్లో తెచ్చారని రాయల్ పీపుల ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు రెడ్డి శేఖర్ రాయల్ కొనియాడారు. అనేక చెరువులను నిర్మించి వ్యవసాయానికి సాగునీరు అందించి దక్షిణ భారతదేశాన్ని పాలించిన శ్రీకృష్ణదేవరాయల జయంతిని అధికారకంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కడపలో మీడియాతో ఆయన మాట్లాడుతూ కూరల్లో కరివేపాకు లాగా బలిజలను ప్రస్తుత, గత ప్రభుత్వాలు వాడుకుంటున్నాయన్నారు. నామినేషన్ పదవుల్లో బలిజలకు చోటు కల్పించాలన్నారు. సాధారణ, స్థానిక ఎన్నికల్లో బలిజలకు సీట్లు కేటాయించాలని కోరారు. లేనియెడల బలిజ, కాపు, ఒంటరి, తెగలను ఏకం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ ఐక్యవేదిక కన్వీనర్ సమతం రాము, పీపుల్‌ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు రవి, గంగాధర్ పాల్గొన్నారు.

## రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరు

గాలివీడు, ఏప్రిల్ 19(ప్రభాతవార్త):

ఎసీస కార్పొరేషన్ కింద రెండు ఎలక్ట్రిక్ ఆటోలు మంజూరైనట్లు ఎంపీడీఓ జవహర్‌బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేట్ బ్యాంక్, గ్రామీణ బ్యాంక్ ఒక్కొక్కటి చొప్పున రెండు యూనిట్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్ విలువ రూ.3 లక్షలు కాగా ప్రభుత్వం లక్ష రూపాయలు సబ్సిడీ ఇవ్వగా, బ్యాంకు రూ.1.85 లక్షలు రుణం మంజూరు చేయనుందన్నారు. మిగిలిన రూ.15 వేలు లబ్దిదారుడు చెల్లించి ఎలక్ట్రిక్ ఆటోను పొందాల్సి ఉంటుందన్నారు. ఈ రుణాలతో ఎస్సీ వర్గాలకు చెందిననిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. అర్హులైన అభ్యర్థులు మే 20లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

## పిల్లలు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

చిట్వేలి, ఏప్రిల్ 19,ప్రభాతవార్త:



పిల్లలకు బహుమతులు అందిస్తున్న ఉపాధ్యాయులు

ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి, ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని శ్రీ సాయి వికాస్ పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మెగా పేరెంట్స్ మీట్ ను ఆదర్శంగా తీసుకుని తమ పాఠశాలలో పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ రెడ్డయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలో లోటు పాట్లను తమ తల్లిదండ్రులతో చర్చించి వారిలో పురోగతిని సాధించే దిశగా ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. చేతిరాత, అబాకస్, రాష్ట్రస్థాయి వివిధ పరీక్షల్లో రాణించిన విద్యార్థులకు ఉత్తీర్ణత పత్రంతో పాటు బహుమతులను అందజేశారు.సమావేశానికి సహ ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున పిల్లల తల్లిదండ్రులు హాజరు కావడం విశేషం.

## అనారోగ్యంతో హోంగార్డు మృతి

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డ్ శివ కుమార్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు హామీ ఇచ్చారు. హోం గార్డు శివకుమార్ మృతి పట్ల ఎస్పీ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. అంత్యక్రియలో పాల్గొని కుటుంబ సభ్యులను పోలీసు అధికారులు, తోటి సిబ్బంది ఓదార్చరు. పోలీసు హోంగార్డు 498 జి.శివకుమార్ . రాజంపేట సబ్ డివిజన్ పోలీసు అధికారి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. అనారోగ్యంతో సెలవులో ఉన్నారు. సుండుపల్లి లో తన ఇంట్లో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. హోంగార్డు శివకుమార్ మృతిపట్ల సుండుపల్లి ఎస్ఐ. యం.శ్రీనివాసులు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బి.అమరనాథ్ రెడ్డి, రాజంపేట సబ్ డివిజన్ హోంగార్డు ఇంచార్జి,వి. లక్ష్మిరెడ్డి, పోలీసు సిబ్బంది, సహోద్యోగులు విచారం వ్యక్తం చేసి సుండుపల్లి మండలం, కోదూరువాండ్లపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు ఉన్న ఆయన భౌతిక కాయానికి సంతాపం తెలిపి, ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతునికి భార్య నవ్యసుధ, కుమారులు యోగేష్, ధనుష్ ఉన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు హోంగార్డు శివకుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి, దహన సంస్కారాల నిమిత్తం 20 వేల రూపాయల నగదును ఆయన సతీమణి, నవ్యసుధకి అందజేశారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

బిజెపి నేత పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త



వక్ఫ్ చట్టాన్ని వ్య తిరేకిం చడం పేరుతో బెం గాల్ మొత్తం హింసాకాండలో కాలిపోతున్న తీరు, హిందువులను హింసిస్తున్న తీరు, జాతి వ్య తిరేక, హిందూ వ్య తిరేక శక్తులకు తమ కుట్రలను ఎటువం టి అడ్డం కులు లేకుండా అమలు చేయడానికి స్వే చ్ఛ ఇస్తున్న తీరు చూస్తే బెం గాల్‌లో పరిస్థితి చాలా ఆం దోళనకరం గా ఉందని, వెంటనే ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాల విధించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ముర్షిదాబాద్‌లో ప్రారం భమైన ఈ భయం కరమైన హిం స ఇప్పు డు బెంగాల్ అంతటా వ్యాపించిందని,ప్రభుత్వ యంత్రాంగం అల్లర్ల ముందు నిష్క్రియగా మారడమే కాకుం డా, చాలా చోట్ల వారికి సహాయకుడిగా లేదా ప్రేరేపకుడిగా మారిందని ఆరోపించారు.. పరిస్థితి అదుపు తప్ప కముందే, కేంద్ర ప్రభుత్వం పరిపాలనను తన చేతుల్లోకి తీసుకోవాలని కోరారు.

## లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

చిన్నమండెం ఏప్రిల్ 19 ప్రభాతవార్త:

మండలంలోని దేవగుడిపల్లి గ్రామం జల్లావాండ్లపల్లి వద్ద మాండవ్య నది వద్దున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామికి శనివారం ఉదయం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి అభిషేకం చేసి రంగురంగుల పుష్పాలతో అలంకరించారు.అర్చకులు స్వామికి నైవేద్యం సమర్పించి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వాసులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ ర్యాలీలో క్రైస్తవులు

ముద్దనూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త;



పట్టణంలోని క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు రన్ ఫర్ జీసస్(ఏసు క్రీస్తు కొరకు పరుగు) ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ(ఎస్పిజి),సిఎస్ఐ, మన్నా,హెబ్రోన్ చర్చిల క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం క్రైస్తవులు పాత బస్టాండ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు రన్ ఫర్ జీసస్ నినాదాలతో క్రైస్తవులు భారీ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మానవాహారంగా నిలిచారు. రెవరెండ్ సంతోష్ ప్రసన్న రావు ,రెవరెండ్ డ్యానియేల్ వినయ్ కుమార్,పాస్టర్ ప్రభాకర్,బ్రదర్ స్వామిదాస్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చిన్నారులు, మహిళలు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా మహిళ

యర్రగుంట్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త



కడప జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా వెన్నపూస సులోచనమ్మ జిల్లా కాంగ్రెస్ కమిటీ ని ఎ పి పిసిసి అధ్యక్షురాలు వైస్ .యస్ షర్మిల ప్రకటించారు. అందులో జమ్మలమడుగు నియోజకవర్గంలోని యర్రగుంట్ల పట్టణనికి కు చెందిన వెన్నపూస సులోచనమ్మను జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధానకార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భముగా సులోచనమ్మ మాట్లాడుతూ తనను జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి నియమించడము పట్ల సంతోషం గా ఉందని కాంగ్రెస్ అగ్రనేత లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ కి పిసిసి అధ్యక్షురాలు వైస్ .యస్ షర్మిలకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయ జ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమం

ముద్దనూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఉప్పలూరు, ఆకుతోటపల్లె, చిన్న కత్తెర పల్లె, గ్రామాలలో ఎంపీడీవో ముకుందారెడ్డి ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయావరణం నుంచి పాత బస్టాండ్ వరకు ఈవోపీఆర్డి వీరభద్రుడు,ఏపీఎం ఇబ్రహీం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టి కూడలి సమీపంలో మానవహారం గా నిలబడి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర పై ప్రతిజ్ఞ చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సిఐ దస్తగిరి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలోని పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయ గణపతి జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాల ఆవిష్కరణ



రాజంపేట అర్బన్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని నాగిరెడ్డి పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు బాలికల జూనియర్ కళాశాలలో నూతనంగా ప్రతిష్టింపబడిన విజయ గణపతి, జ్ఞాన సరస్వతీ దేవి విగ్రహాలను శనివారం ఆవిష్కరించారు. పాఠశాల, జూనియర్ కళాశాలలోని బాలబాలికలకు చదువులలో మంచి విజయాలను ప్రసాదించాలని కోరుతూ విజయ గణపతిని, జ్ఞానానికి ప్రతీక అయిన జ్ఞాన సరస్వతి దేవిని ఇక్కడ నెలకొల్పారు. రాజంపేటకు చెందిన శిల్పి ఆనందచారి రాజేశ్వరి దంపతులు విజయ గణపతి విగ్రహాన్ని, విశ్రాంత ఆంగ్ల అధ్యాపకులు డాక్టర్ మీసరగండ నాగేంద్రప్రసాద్ శ్రీదేవి దంపతులు జ్ఞాన సరస్వతి దేవి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రెండువిగ్రహాలనుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలలిత కుమారి, ఉపాధ్యాయులు ఖాదర్ బాషా, గంగనపల్లి వెంకటరమణ, బోగా వెంకటసుబ్బయ్య, లక్ష్మీనారాయణ, రవిశంకర్ రెడ్డి, మస్తాన్, తులసీ స్వర్ణలత, గౌరి, గీతా, రమణమ్మ, జీ.వి. ప్రసాదరావు, పాలేటి సుబ్బరాయుడు, ఆర్.వి. రమణమ్మ, గొంటుముక్కల వెంకటరమణ, పెంచలయ్య, షాకీర్ హుస్సేన్, గ్రామస్తులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని అభిషేకాలు నిర్వహించి, అనంతరం పూజలు చేశారు. అందరికి ప్రసాదాలను పంచిపెట్టారు.

## స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో డ్వామా పీడీ



చిన్నమండెం ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలకేంద్రంలో శనివారం జరిగిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో డ్వామా పీడీ.జిల్లా పంచాయతీ అధికారి పాల్గొని ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్యక్రమ నిర్వాణంపై పలుసూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం నిర్వహించిన ర్యాలీ మానవహారంలో పాల్గొని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మండలంలోని అన్నిగ్రామాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శేఖర్బి నాయక్ను మండల ప్రత్యేక అధికారి, మండల స్థాయి అధికారులు, పంచాయతీ సిబ్బంది ఎంఈఓ, బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వెలుగు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పగలే వెలుగులు విద్యుత్ వృధా

### పట్టించుకోని అధికారులు



ముద్దనూరు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త:

మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దనూరు జమ్మలమడుగు ప్రధాన రహదారిలోని రైల్వే గేట్ నుంచి శివాలయం వరకు వరకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు, మరియు స్థానిక బాలికల ఉన్నత పాఠశాల సమీపంలోని ఓ వీధిలో నిత్యం వీధి దీపాలు పగలే వెలుగుతూ విద్యుత్ వృధా అవుతుందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం అధికారులు రహదారి వెంబడి ప్రయాణిస్తున్న చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, అధికారుల నిర్వహణ లోపంతో నిత్యం వెలుగుతూనే దర్శనమిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని విద్యుత్ వృధాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరారు.















## ఫస్ట్ ఎయిడ్ సిపిఆర్ పై అవగాహన




రాయచోటి ఏప్రిల్ 19 ప్రభాతవార్త

శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్" అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంకల్ప హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. అనంతనాగ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"ఫస్ట్ ఎయిడ్ అనేది గాయపడిన లేదా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురైన వ్యక్తికి పూర్తి వైద్యసాయం అందే వరకు ప్రాథమికంగా ఇచ్చే చికిత్స. ఇది బాధితుని ప్రాణాలను రక్షించడానికి, స్థితిని నిలుపుకోవడానికి, మరింత ప్రమాదం నుంచి నివారించడానికి ఉపయోగపడుతుంది" అని వివరించారు. డాక్టర్ అనంతనాగ్ సిపిఆర్ – కార్డియోపల్మనరీ రిసస్సిటేషన్) యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ గుండెపోటు, ఊపిరితిత్తుల సమస్యలు, మూర్చ, రక్తస్రావం, పాము లేదా పురుగు కాటులు వంటి అత్యవసర పరిస్థితుల్లో సమయానికి స్పందించడం ఎంత అవసరమో వివరించారు. "సిపిఆర్ చేయడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుంది" అని తెలియజేశారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, "ప్రతి విద్యార్థి ఫస్ట్ ఎయిడ్ మరియు సిపిఆర్ పై అవగాహన కలిగి ఉండటం అత్యవసరం. ఇది తమ కుటుంబ సభ్యులతో పాటు సమాజానికి కూడా ఉపయోగపడుతుంది" అని చెప్పారు. అలాగే ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని, అత్యవసర సమయంలో ప్రాథమిక చికిత్స ద్వారా బాధితులను కాపాడే ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు సిపిఆర్ ప్రాక్టికల్ పద్ధతులు చూపించడమేకాకుండా, వారిచే చేయించి అవగాహన కల్పించారు. డాక్టర్ కె. అనంతనాగ్‌ను కళాశాల తరఫున ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ ఇంతియాజ్, ఎన్.ఎస్.ఎస్ ఆఫీసర్ శ్రీ కె. రెడ్డయ్య, విభాగ సభ్యులు గణేష్, హరినాధ, పావని పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించుకోవాలి




బద్వేలు, ఏప్రిల్ 19, ప్రభాతవార్త

ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గించుకోవడం లేదా తిరిగి మరో రకంగా ఉపయోగించాలనీ లేదా పునరుత్పత్తి చేయాలని బిజివేముల వీరారెడ్డి కళాశాల డిగ్రీ ప్రిన్సిపాల్ డా.కె వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం. డిగ్రీ కళాశాలలో యన్.యస్.యస్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఎలాక్ట్రానిక్ వ్యర్థాలను వీలైనంతవరకు తగ్గించాలన్నారు. వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహణ చేయలేని యెడల మన భావితరాలు భవిష్యత్తులో అనేక సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఎస్ఏ నోడల్ అధికారి సి.హెచ్.ఈశ్వరయ్య, యన్.యస్.యస్. సమన్వయకర్తలు డా.యం దొరస్వామి నాయక్, డా.జి.రవీంద్ర రెడ్డి, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

యర్రగుంట్ల ఏప్రిల్ 19 ప్రభాతవార్త



యర్రగుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలుర), ముందు వైపు ప్రహరీ గోడలపైన దాతల సహకారంతో దేశనాయకులు, సంఘ సంస్కర్తలు, శాస్త్రవేత్తల చిత్రాలను గీయుట జరుగుతున్నదని ప్రదానోపాధ్యాయులు రామాంజనేయ రెడ్డి, ఉపాధ్యాయులు చంద్ర ఓబులరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల్లో దేశ భక్తిని, సమాజ సేవను తెలియజేయుటకు ఈ ప్రయత్నం కొంత ఉపయోగపడుతుందని తాము ఆశిస్తున్నామని వారు తెలిపారు. ఈ పాఠశాల స్థాపించి 75 సంవత్సరాలు కావస్తున్నదని, ఈ సందర్భంగా పాఠశాలలో ప్లాటినం వేడుకలకును పూర్వ విద్యార్థులు, దాతల, సహాయ సహకారాలతో జరుపుటకు ప్రయత్నం చేస్తున్నామని వారు తెలిపారు.

## పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజారోగ్యం

### ఎమ్మెల్యే షాజహాన్ భాష




మదనపల్లి, ఏప్రిల్ 19 ప్రభాత వార్త

పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజారోగ్యమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. శనివారం పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్, ఎమ్మెల్యే షాజహాన్ భాషలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గ హెడ్ క్వార్టర్ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారన్నారు. వారి ప్రకారంనేడు మదనపల్లి పట్టణం మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో టిటిడి కళ్యాణ మండపం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వరకు ఏర్పాటుచేసిన స్వర్ణాంధ్ర స్వచ్ఛంద ర్యాలీలో భాగంగా పాల్గొనడం జరిగిందన్నారు. పట్టణంలో ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్మన్ మనుజ రెడ్డి, మహిళా సంఘాల ఆర్పీలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గజ వాహనంపై రామలింగేశ్వరుడు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 19, ప్రభాతవార్త :



పెన్నానది తీరాన సాక్షాత్తు శ్రీరామునిచే ప్రతిష్ఠితమైన రామేశ్వరంలోని శ్రీ రాజరాజేశ్వరి దేవి సమేత శ్రీ ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీధర్, దేవస్థానం పాలకమండలి చైర్మన్ మార్తల రాజారెడ్డి, పాలక మండలి కమిటీ సభ్యులు మరియు ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం 7 గంటలకు ప్రధాన కలశ పూజ, హోమం, అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దేవస్థానం నందు లలితా సహస్ర నామ స్తోత్ర కుంకుమార్చన, దశ హారతులు అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారు గజ వాహనంపై రామేశ్వరం పుర వీధుల్లో మేళతాళాలు, మంగళ వాయిద్యములతో వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు.

## సత్తా చాటిన శ్రీ సిద్ధార్థ విద్యార్థులు

మదనపల్లి క్రైమ్ ఏప్రిల్ 19 ప్రభాతవార్త.



జేఈఈ మెయిన్స్ ఫలితాలు శ్రీ వెంకటరెడ్డి సిద్ధార్థ కళాశాల విద్యార్థులు సత్తా చాటినట్లు కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి విడుదల చేసిన ఫలితాల్లో బి. తనుశ్రీ: 95.88, పి. దేదీప్య సాయి: 93.66 పర్సంటైల్, పి. మహమ్మద్ స్టీల్: 90.56 పర్సంటైల్, జి. మిథున్ హాజీ హారన్: 88.83 పర్సంటైల్, ఎస్. పి. అల్మాస్: 82.88 పర్సంటైల్, పి. మోక్షజ్ఞ రెడ్డి: 80.30 పర్సంటైల్ సాధించి కళాశాలకు ప్రత్యేక గుర్తింపును తీసుకురావటం జరిగిందన్నారు. ప్రతి ఏడాది ఇంటర్, జేఈఈ మెయిన్స్, ఎంసెట్ ర్యాంకుల్లో తమ కళాశాల విద్యార్థులే ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయిలోనూ, పట్టణ స్థాయిలోనూ మొదటి రెండు స్థానాలను తమ కళాశాల విద్యార్థులు కావటం సంతోషంగా ఉందన్నారు. మిగిలిన విద్యార్థులు సైతం అత్యుత్తమ పర్సంటైల్‌లు సాధించి తమ సత్తా చాటారన్నారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులను, వారికి సహకరించిన అధ్యాపకులను, తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్ వెంకట రెడ్డి, డైరెక్టర్ హమంత్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రభుత్వం వైద్యులపై

## దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకుమార్

పీలేరు ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

ప్రభుత్వం వైద్యులపై దాడులు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ వైద్యుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు నందకిషోర్ తెలిపారు. శనివారం భారతీయ వైద్యుల సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నందకిషోర్, కార్యదర్శి డాక్టర్ సుభాష్ చంద్రబోస్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ సేవ కుమార్ బృందం పీలేరు భారతీయ వైద్యుల సంఘం శాఖను సందర్శించారు. స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో జరిగిన వైద్యుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పీలేరు ఐఎంఏ శాఖ ప్రతి నెలా డాక్టర్లకు వైద్య విద్యలో అధునాతన చికిత్సలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తుండడం ప్రశంసనీయమని తెలిపారు. డాక్టర్లపై దాడులు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కొత్త ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వాలని, పాత ఆసుపత్రుల అనుమతులు రెన్యూవల్ ప్రాసెస్ సులభతరం చేయాలని కోరారు. మిక్సోపతిని ప్రోత్సహించకూడదని, అల్లోపతి వైద్య విధానంలోకి మిగిలిన వైద్య విధానాలను కలపకూడదని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత వైద్యుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ పి. చంద్రశేఖర్, పీలేరు శాఖ అధ్యక్షులు డాక్టర్ మమతా లక్ష్మి, కార్యదర్శి డాక్టర్ పవన్ కుమార్, కోశాధికారి డాక్టర్ ఈశ్వర్ సురేంద్ర, డాక్టర్ రాజా సాహెబ్, డాక్టర్ శ్రీనివాస్ గుప్త, డాక్టర్ నాగవేణి, డాక్టర్ శివయ్య, డాక్టర్ రూపేష్ కుమార్ రెడ్డి, డాక్టర్ హరీష్, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, డాక్టర్ అలీమ్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో థీమ్ హెచ్ ఆర్ కనెక్ట్ 2కె25



కురబలకోట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్)లోని శిక్షణ, ప్లేస్మెంట్ విభాగం క్యాంపస్‌ను కార్పొరేట్‌కు అనుసంధానించడం: నైపుణ్యాలు, మనస్తత్వం మరియు రేపటి కోసం కెరీర్‌లు అనే థీమ్‌తో హెచ్ ఆర్ (బీళి) కనెక్ట్ 2కె25 ను నిర్వహించినారు. ఈ కార్యక్రమం విద్యార్థులు ప్రముఖ పరిశ్రమ నాయకులతో సన్నిహితంగా ఉండటానికి మరియు ఉపాధి మరియు కెరీర్ సంసిద్ధత యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యంపై అంతర్దృష్టులను పొందడానికి ఒక డైనమిక్ వేదికగా ఉపయోగపడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సంస్థల నుండి వక్తలు పాల్గొన్నారు, వారు పరిశ్రమ అంచనాలు, నైపుణ్య అభివృద్ధి యొక్క ప్రాముఖ్యత మరియు భవిష్యత్తు కెరీర్‌లకు సరైన మనస్తత్వాన్ని నిర్మించడంపై తమ ఆలోచనలు విద్యార్థులతో పంచుకున్నారు. ఇంటరాక్టివ్ సెషన్‌లు విద్యార్థులకు కెరీర్ ప్లానింగ్, కార్పొరేట్ అంచనాలు మరియు రేపటి ఉద్యోగ మార్కెట్‌లో విజయానికి అవసరమైన ఉద్భవిస్తున్న నైపుణ్యాలపై వాస్తవ ప్రపంచ దృక్పథాలను అందించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు, వారు అనుభవజ్ఞులైన హెచ్ ఆర్ నిపుణులతో నేరుగా కనెక్ట్ అయ్యే అవకాశాన్ని అభినందించారు. వృత్తిపరమైన ప్రపంచంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన సామర్థ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడంలో మిట్స్ కళాశాల యొక్క నిబద్ధతను వారు అభినందించారు. కార్యక్రమం లో ఈవెంట్ కో ఆర్డినేటర్ దస్తగిరి బాషా, ప్లేస్మెంట్ ఆఫీసర్ ద్రుపద్ వర్మ, జయ చంద్ర, ప్రవీణ్, సోమేశ్ కుమార్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీడ్కోలు సమావేశం

కురబలకోట ఏప్రిల్ 19 ప్రభాతవార్త

మండలం అంగళ్లు గ్రామంలోని విశ్వం డిగ్రీ కళాశాలలో LUMORA-2K25 ఘనంగా నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి గారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె DSP ఎస్. మహేంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు చేరాలని, సాంకేతిక నైపుణ్యం పెంచుకోవాలని, సోసియల్ మీడియా వినియోగం తగ్గించుకొని కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నాలిజి స్కిల్స్ పెంచుకోవాలని, మంచి అలవాట్లు పెంపొందించుకోవాలని, నేటి యువతే రేపటి భారత దేశ అభివృద్ధి దోహకులని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మలిపెద్ది ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరు ఉన్నత శిఖరాలను చేరాలని, కళాశా లలో ఇంకా కొత్త కోర్సులను ప్రారంభిస్తున్నట్టు చెప్పారు. ప్రిన్సిపాల్ సి. రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే కళాశాలకు వెన్నుముక అని విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మలిపెద్ది బయ్యారెడ్డి, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, విశ్వం CBSC స్కూల్ ప్రిన్సిపాల్ రొస్లిన్ ప్రియ, అధ్యాపకులు. మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఆకడమిక్స్ toppers కి మరియు గేమ్స్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు వచ్చిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



## నేర నిరూపణ జరగాలంటే ఎస్సీ, ఎస్టీలపై దూషణ బహిరంగంగా జరిగి వుండాలి

### (సుప్రీం కోర్టు స్పష్టీకరణ)

బద్వేలు లీగల్, ఏప్రిల్ 19 ప్రభాతవార్త :

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు (అత్యాచార నిరోధక) చట్టం 1989 లోని సెక్షన్-3(1) (ఆర్) క్రింద నేర నిరూపణ జరగాలంటే నిందితుడు ఎస్సీ లేక ఎస్టీ వర్గానికి చెందిన వ్యక్తిని ఉద్దేశ్యపూర్వకంగా ప్రజలందరిలో లేక ప్రజా క్షేత్రంలో బహిరంగంగా అవమానించినట్లు లేక బెదిరించినట్లు నిరూపించాల్సి వుంటుందని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసింది. ఎస్సీ, ఎస్టీల రక్షణ కోసం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని కోర్టు మండిపడింది. ఓ కేసుకు సంబంధించిన ఘటన నాలుగు గోడల మధ్య జరిగింది. ఆ తరువాత పిర్యాదుదారుని సహచరులు ఘటనా స్థలానికి చేరుకున్నారని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో వెల్లడించడాన్ని కోర్టు తప్పుపడుతూ కేసుకు కారణమైన ఘటన అందరూ చూస్తుండగా బహిరంగం ప్రదేశంలో జరగలేదంటూ జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీలతో కూడిన ధర్మాసనం ఈ కేసును కొట్టివేసింది. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్-3(1)(ఎస్) క్రింద నేరం రుజువు కావాలంటే ఏదైనా బహిరంగ ప్రదేశంలో నిందితుడు షెడ్యూల్డు కులాలు లేక షెడ్యూల్డు తెగల వర్గానికి చెందిన వ్యక్తిని కులం పేరుతో దూషించి వుండాలని కోర్టు తెలుపుతూ తే.31-01-2025 దీన ఈ తీర్పును వెలువరించింది. (కరుప్పుదయార్ ఎదిరి స్టేట్ ఆఫ్ మద్రాస్, స్పెషల్ లీవ్ పిటీషన్ క్రిమినల్ నెం.8778-8779/2024.)

## ఈ చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాల నియంత్రణపై అవగాహన ర్యాలీ

పులివెందుల, ఏప్రిల్19, ప్రభాత వార్త:

ఈ చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రించడం శాస్త్రీయంగా వదిలించడంపై శనివారం అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని మున్సిపల్ అధికారులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం పులివెందుల మున్సిపల్ అధికారులు నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పూలంగళ్ళ సర్కిల్ వద్ద నుండి ప్రకృతి రెస్టారెంట్ వరకు పాలక మండలి ,కూటమి నాయ కులు,ఆర్పీలు ఈ చెక్ ఎలక్ట్రానిక్ వ్యర్థాలను నియంత్రించండి శాస్త్రీయంగా వదిలించండి కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రాముడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పూలంగళ్ళ వద్ద మానవహారంగా నిలబడి మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కౌన్సిలర్లు, టీడీపి నాయకులు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పూలంగళ్ళ సర్కిల్ నుండి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రకృతి రెస్టారెంట్ వరకు ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర ప్రాజెక్టు హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్, కోడి రమణ, మున్సిపల్ అధికారులు. మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు,



ర్యాలీలో పాల్గొన్న వారిచే ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం














